జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక



చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761



epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com




గురువారం | 10-7-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 392 పేజీలు: 4 వెల : రూ.7


## విద్యా సంస్థల ఆవరణలో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే..

# జైలుకే!

* మత్తు పదార్థాల నిర్మూలనపై జిల్లా ఎస్పీ ఫోకస్
* జిల్లావ్యాప్తంగా విస్తృతంగా పోలీసుల తనిఖీలు
* పొగాకు ఉత్పత్తులు విక్రయించడం లేదని బోర్డులు
* విక్రయిస్తున్న వ్యాపారులకు అపరాధ రుసుం, కేసులు





**శ్రీకాకుళం క్రైం, జూలై 9 (వార్త):** మత్తు పదార్థాల నిర్మూలనపై ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఫోకస్ పెట్టారు. మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్న యువతతో పాటు ఇతరులను మార్చి సభ్య సమాజంలో వారికి మంచి భవిష్యత్తు ఇవ్వడమే కాకుండా.. సమాజ శ్రేయస్సుకు దోహద పడే వ్యక్తులుగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో జిల్లా పోలీసులు ముందుకు వెళుతున్నారు. ఇందులో భాగంగానే గంజాయి, పొగాకు ఉత్పత్తులు, గుట్కా, ఇతర మత్తుపదార్థాల వినియోగాన్ని అరికట్టడం, వీటి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాడానికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగానే పోలీసు అధికారులు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ పేరుతో స్కూల్స్, కాలేజెస్ పరిసర ప్రాంతాల్లోని గుట్కాలు, మత్తు పదార్థాలు విక్రయిస్తున్న దుకాణాలపై దాడులు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. ప్రజారోగ్యాన్ని పాడు చేసే పొగాకు ఉత్పత్తులపై అనుమతులకు వ్యతిరేకంగా, గుట్కా నిల్వలను ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉంటూ, విక్రయాలకు పాల్పడు తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నారు. వారి వద్ద అక్రమంగా కలిగిఉన్న పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని ఆయా యజమానులపై కేసులు నమోదు చేస్తున్నారు. ఈ సోదాలు నిరంతరం కొనసాగుతాయని, యువతను పాడు చేసే మత్తు పదార్థాలు, పొగాకు ఉత్పత్తుల నిల్వలు కలిగి ఉన్న, అక్రమంగా వాటిని విక్రయాలు జరిపిన ఏ మాత్రం ఉపేక్షించేది లేదని జిల్లా పోలీసులు హెచ్చరిస్తున్నారు. అలాగే వివిధ కళాశాలలో విద్యా ర్థినీ, విద్యార్థులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి గంజాయి, పొగాకు ఉత్పత్తులు, గుట్కా, ఇతర మత్తుపదార్థాలను తీసుకోవడం వల్ల కలిగే అనార్థాల గురించి ప్రత్యేక నిపుణులతో అవగాహన కల్పిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలో రెండో రోజులుగా విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లోని షాపుల్లో పోలీసులు తనిఖీలు జరిగాయి. విద్యా సంస్థల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మకానికి లేదు అనే బోర్డులు ఏర్పాటు చేయాలని వ్యాపారులకు సూచించారు.

### విద్యాలయాల పరిధిలో పొగాకు ఉత్పత్తులు అమ్మితే చర్యలు

**మందస, జులై 9(వార్త):** విద్యాలయాల ఆవరణలలో పొగాకు ఉత్పత్తులు అమ్మితే చర్యలు తీసుకుంటామని మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ హెచ్చరించారు. మండలంలోని హరిపురంలో గల శ్రీకుమార్, ఆదిత్య, భవానీ ఐటీఐ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంబుగాం తదితర ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దుకాణదారులతో మాట్లాడుతూ సిగరెట్లు, బీడీలతో పాటు పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరమన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే తప్పక చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలు, కళాశాలు, విద్యాసంస్థలకు 100 మీటర్ల లోపు టొబాకోతో తయారు చేసిన వస్తువులు విక్రయించడం నేరమన్నారు. పొగాకు ఉత్పత్తులు అమ్మకాలు సాగిస్తున్న పలు దుకాణదారులకు సిగరెట్స్, టొబాకో ప్రొడక్స్ యాక్ట్ ప్రకారం రెండు వందల రూపాయల చొప్పున జరిమానా విధించారు. ఆయనతో పాటు పోలీసు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

### గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్టు

**పలాస, జూలై9(వార్త):** గంజాయి తరలిస్తున్న తమిళనాడుకు చెందిన దినేష్ కార్తీక్, ఒడిశాకు చెందిన చిత్తరంజన్ దాస్‌లను అరెస్టు చేసి వారి నుంచి 6.9 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు కాశీబుగ్గ పట్టణ సీఐ పి.సూర్యనారాయణ వెల్లడించారు. ఈ మేరకు బుధవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్లో ఆయన మీడియాతో మాట్లాడారు. తమిళనాడు చెందిన దినేష్ కార్తీక్ చెడు అలవాట్లకు బానిసై ఒడిశాకు చెందిన రింకు అలియాస్ విజయ్ అనే వ్యక్తి నుంచి నాలుగు కేజీల గంజాయిని కొనుగోలు చేశాడు. ఆ గంజాయిని పలాస రైల్వే స్టేషన్ మీదుగా తమిళనాడుకు తరలించేందుకు ప్రయత్నిస్తుండగా కాశీబుగ్గ సీతారామ ఆలయం వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో కేసులో ఒడిశాకు చెందిన చిత్తరంజన్ దాస్ పర్లాకిమిడిలో గుర్తు తెలియని వ్యక్తి నుంచి 2.9 కేజీలు గంజాయిని కొనుగోలు చేసి కటక్ తరలిస్తుండగా పలాస రైల్వే స్టేషన్‌లో పోలీసులకు పట్టుబడ్డాడు. వీరిపై కేసులు నమోదు చేశామని సీఐ తెలిపారు.

### మహిళల భద్రతకు..

## మొదటి ప్రాధాన్యం

* నారీశక్తి పేరిట విస్తృతంగా అవగాహన
* మహిళల రక్షణకే శక్తి యాప్
* ప్రతి మహిళా ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి
* ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి

మహిళలు భద్రత జిల్లా పోలీసు శాఖ మొదట ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి బుధవారం తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో నారీ శక్తి కార్యక్రమం పేరిట పట్టణ, గ్రామీణ ప్రజానీకానికి, విద్యార్థులకు జిల్లాలో అన్ని పోలీసు స్టేషన్లు పరిధిలో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. మహిళలపై జరుగుతున్న దాడులు, గృహ హింస, సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న వేధింపులు, శక్తి యాప్ ఉపయోగం, ప్రయోజనాలు అవశ్యకతపై వివరిస్తున్నామన్నారు. విద్యార్థులు చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని, మహిళ రక్షణకు గల చట్టాలు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, చైల్డ్ మ్యారేజ్ వంటి అంశాలపై సోషల్ మీడియాలో డిజిటల్ అరెస్టు, అసభ్యకరమైన పోస్టులు, ఫోటో మార్ఫింగ్ వాటిపై అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మహిళల భద్రత కొరకు రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో తెచ్చిన శక్తి యాప్‌ను ప్రతి మహిళ ఫోన్లో డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందగలరన్నారు. డయల్ 112, సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930, చైల్డ్ హెల్ప్ లైన్ 1098,శక్తి యాప్ ద్వారా అందిస్తున్న సేవలు, ఎస్ఓఎస్ బటన్ వంటి అత్యవసర నెంబర్లపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి ఆపద సమయంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళల రక్షణకు శక్తి యాప్ దోహదపడుతుందని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తెలిపారు.

# కడుపుకోత







* ఒకేరోజు ఇద్దరు బాలింతలు మృతి
* వైద్యురాలి నిర్లక్ష్యమంటున్న కుటుంబీకులు
* మృతదేహాలతో ఆందోళనకు దిగిన బంధువులు
* జలుమూరు మండలంలో విషాదం

**శ్రీకాకుళం క్రైం, జూలై 9 (వార్త):** వైద్యురాలి నిర్లక్ష్యం కారణంగా ఇద్దరు బాలింతలు మృతి చెందారంటూ బుడితి, పాగోడు జంక్షన్ వద్ద కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే.. జలుమూరు మండలం పాగోడు గ్రామానికి చెందిన నార ధనలక్ష్మి(22), యలమంచిలికి చెందిన పట్ట అరుణ(23) అనే బాలింతలు మంగళవారం రాత్రి శ్రీకాకుళంలోని రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. వీరిద్దరూ పురిటినొప్పులతో బుడితి సామాజిక ఆస్పత్రిలో చేరారు. డాక్టర్ బాన్న శోభారాణి వీరిద్దరికీ సోమవారం ఆపరేషన్ చేయగా ఇద్దరు మగబిడ్డలు జన్మించారు. ఆపరేషన్ తర్వాత అరుణ, ధనలక్ష్మికి ఓవర్ బ్లీడింగ్ అయింది. పరిస్థితి విషమించడంతో వారిద్దరినీ శ్రీకాకుళంలో రిమ్స్‌కు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. బుడితి సీహెచ్‌సీ వైద్యాధికారి నిర్లక్ష్యం కారణంగా వారిద్దరూ మృతి చెందారని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆరోపిస్తూ బుధవారం బుడితి, పాగోడు కూడలి సమీపంలో మృతదేహాలతో ఆందోళనకు దిగారు. నరసన్నపేట సీఐ ఎం.శ్రీనివాసరావు, ఎస్ఐ ఆశోక్‌బాబు సంఘటనా స్థలాలకు చేరుకుని మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి శాంతింపజేశారు. న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆ ఇద్దరి కుటుంబీకులు మృతదేహాలను తీసుకుని స్వగ్రామాలకు వెళ్లిపోయారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## కొత్తకోట పీఏసీఎస్ డైరెక్టర్‌గా పైడి మురళి



**సరుబుజ్జిలి, జులై 9(వార్త):** సరుబుజ్జిలి మండల జనసేన అధ్యక్షుడు పైడి మురళి మోహన్ కొత్తకోట పీఏసీఎస్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఆయనకు పార్టీ సభ్యులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమన మాట్లానఅడుతూ ఈ పదవి తనపై మరింత బాధ్యత పెంచుతుందని, రైతు అభివృద్ధి కోసం పాటు పడతానని న్నారు. కూటమి నాయుకులకు హృదయపూర్వక ధన్య వాదాలు తెలిపారు.


## పారదర్శకంగా స్వయంశక్తి సంఘాల లెక్కలు-బుక్కులు



**మందస, జులై 9(వార్త):** స్వయం శక్తి సంఘాల లెక్కలు-బుక్కులు పారదర్శకంగా ఉండాలని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు అన్నారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిబ్బంది సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర పేదరిక నిర్మూలనా సంస్థ(సెర్ప్) పరిధిలో పంచ సూత్రాల ప్రకారం పనిచేస్తున్న స్వయం శక్తి సంఘాలన్నింటికీ నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్(ఎన్ఆర్ఎల్ఎం) ద్వారా జీవనోపాదులను కల్పించి ప్రతి మహిళను ఒక ఎంటర్ ప్రైనర్ గా తయారు చేయాలనే ప్రభుత్వ ఉద్దేశానికి అనుగుణంగా ప్రతి సంఘం తాలూకా లెక్కలను సభ్యురాల వారీగా ఆన్లైన్లో పొందుపరుస్తున్నట్టు తెలిపారు. పారదర్శకంగా మన లెక్కలు-మన బుక్కులో అనే వెబ్ సైట్ లో ఖచ్చితంగా పొందుపరచాలని సిబ్బందికి సూచించారు. ప్రతీ సంఘం తాలుక లెక్కలు సభ్యురాలి వారీగా వారి బుక్కులో ఉండేటట్లు చూడాల్సిన బాధ్యతను సంబంధిత సిబ్బంది తీసుకోవాలన్నారు. సంఘం బుక్ కీపర్ల ద్వారా ఎవరి పుస్తకాన్ని వారే స్పష్టంగా, పారదర్శకంగా రాపించుకునేటట్లుగా అన్ని సంఘాలను ఫెసిలిటేట్ చేయాలని సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ నెల 10న తేదీన అన్ని పాఠశాలల్లో నిర్వహిస్తున్న పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి చదువుకుంటున్న పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు కూడా అన్ని పాఠశాలల్లో హాజరయ్యేటట్లు సిబ్బంది అందరూ మొబలైజ్ చేయాలన్నారు.

కార్యక్రమంలో లీగల్ కోఆర్డినేటర్ తారకమోహన్, అకౌంటెంట్ కళ్యాణితో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు ముఖలింగం, స్వామినాయుడు, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలి



**పలాస, జులై 9(వార్త):** పెండింగ్‌లో ఉన్న 4200 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, జీవో నెంబర్ 77 రద్దు చేయాలని పిడిఎస్యు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఏం వినోద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ రవి డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్),(పిడిఎస్యు) ఆధ్వర్యంలో పలాస తాసిల్దార్ నందు ధర్నా బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏం వినోద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ రవి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 4200 కోట్లు వెంటనే విడుదల చేయాలని ఉన్నత చదువులు చదువుకోవడానికి అడ్డుగా ఉన్నటువంటి జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఆలోచించి మెడికల్ విద్యనుఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు చేరువ చేసేలాగా నిర్ణయం తీసుకొని, రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలో ప్రభుత్వమే రన్ చేయాలని, 107,108 జీవోను రద్దు చేయాలనీ, సాంఘిక సంక్షేమ హాస్టల్సలలో ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని కోరారు. లేకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సాయి, జిల్లా సహాయ కార్యదర్శి హరికృష్ణ, సమితి సభ్యులు సోమేశ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం



**శ్రీకాకుళం, జులై 9(వార్త):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవం శ్రీకాకుళం జిల్లా కన్వీనర్ బోర గోపి ఆధ్వర్యంలో గ్లోబల్ జూనియర్ కాలేజీలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు లోకనాథం ఆనంద్‌రావు మాట్లాడుతూ ఏబీవీపీ సిద్ధాంతం కోసం పని చేస్తుందన్నారు. ముఖ్య అతిథి, నెహ్రూ యువ కేంద్రం, డైరెక్టర్ ఉజ్వల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా ఏబీవీపీ ముందుండి పరిష్కరిస్తోందన్నారు. విశిష్ట అతిథి రవితేజ డెవలపర్స్ పోకతోట సింహాచలం మాట్లాడుతూ సాధారణ విద్యార్థులను రాజకీయాలకు అతీతంగా దేశభక్తులుగా తీర్చిదిద్దుతూ ప్రపంచ దేశాలలో గౌరవప్రద దేశంగా భారత్‌ని నిలబెట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్న క్యాడర్ బెస్ట్ మాస్ ఆర్గనైజేషన్ ఏబీవీపీ అన్నారు. విశిష్ట అతిథి పాండా గోపాల్ మాట్లాడుతూ ఏబీవీపీ నేటికి 73 వసంతాలు పూర్తి చేసుకొని 74 వసంతంలోకి అడుగుపెట్టిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, రోహిత్, గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ తాతారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టపగలే పలాసలో దౌర్జన్యం



**పలాస, జులై 9(వార్త):** ఊర్లో ఉన్నామో లేక అడవుల్లో ఉన్నామో తెలియని పరిస్థితి నెలకొందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. బాధితుడు కథనం మేరకు కాశీబుగ్గ తిలక్ నగర్ వీధిలో రాంబాబు అనే వ్యక్తి ఒంటరిగా ఇంట్లో ఉన్న సమయంలో బమ్మిడి నారాయణరావు అనే వ్యక్తి కొంతమంది రౌడీ మూకలతో దాడి చేశారని వాపోయారు. ఇంట్లో ఉన్న సామాగ్రిని చిందరవందర చేసి బయట విసిరి వేశారని, ఆ తర్వాత కొద్దిసేపటి తర్వాత బాదిత వ్యక్తి తన ఇంట్లో ఉన్న సామాను చూసుకుంటే అక్కడ విలువైన పత్రాలు, ఖరీదైన వస్తువులు కనపడకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బాధితుడు 100 సమాచారం ఇచ్చాడు. సమాచారాన్ని తెలుసుకున్నటువంటి పోలీసులు సంఘటన స్థలం చేరుకుని, ఇంటి తాళాలను వేసి బమ్మిడి నారాయణరావుపై క్రిమినల్ కేసు వేయడం జరిగిందని పోలీసులు వెల్లడించారు . ఇలా దౌర్జన్యం చేయడం అనేది మంచి పద్ధతి కాదని, చూసినటువంటి వ్యక్తులు చుట్టుపక్క ఉన్నటువంటి వాళ్లు పోలీసులకు పరిస్థితిని వివరించారు. ఈ మేరకు సమగ్ర విచారణ చేసి దర్యాప్తు చేస్తున్నామని కాశీబుగ్గ పోలీసులు తెలియజేశారు.




## లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

**పలాస, జులై 9(వార్త):** లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ మేరీ కేథరిన్ హెచ్చరించారు. పలాస ఆర్డిఓ ఆఫీసు నందు మల్టీ లెవెల్ అప్రూవేటైడ్ కమిటీ మెంబర్స్ కమిటీ పలాస ఆర్డిఓ జి.వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టెక్కలి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మేరీ కేథరిన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు లోబడి స్కానింగ్ సెంటర్లు నడవాలని కోరారు. నిబంధనలు లేని వాటిపై చర్యలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో పలాస గైనకాలజిస్ట్ డాక్టర్ నాగ సుశీల, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి ప్రకాష్ రావు, డిప్యూటీ తాసిల్దార్ భాగ్యలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ కరుణ, బోనేల గోపాల్, డిప్యూటీ హెచ్‌ఈఓ విజయలక్ష్మి, లీగల్ అడ్వైజర్ జగదీష్, చైల్డ్ లైన్ సూపర్‌వైజర్ జాస్మిన్‌కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ అధ్యక్షుడు మాధవ్‌ను కలిసిన మన్మథరావు



**మందస, జులై 9(వార్త):** భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన పీవీఎన్ మాధవ్‌ను రాష్ట్ర ఓబీసీ మోర్చా కోకన్వీనర్ ప్రధాన మన్మధరావు మర్యాద పూర్వకంగా కలిసి, అభినందనలు తెలిపారు. నాయకత్వ మార్పు భారతీయ జనతా పార్టీకి కలసివస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నేడు మెగా పేరెంట్-టీచర్ సమావేశం



**మందస, జులై 9(వార్త):** ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఈ నెల 10న మెగా పేరెంట్, టీచర్ సమావేశం నిర్వహిస్తున్నట్టు మండల విద్యాశాఖ అధికారులు మర్రిపాటి లక్ష్మణరావు, బి.ఎస్.సాల్మన్ చెప్పారు. మందసలో వారు విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 137 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

## మొక్కలను కాపాడుకోవాలి

**ఇచ్ఛాపురం, జులై 9(వార్త):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డొంకూర్‌లో ప్రధానోపాధ్యాయులు జి. హేమకుమారి, బూర్జ పాడు గ్రామపంచాయతీ సెక్రటరీ ఎస్ కృష్ణ ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో మాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం సహకారంతో సుమారుగా 40 ( మామిడి, సపోటా, కొబ్బరి మొక్కలను నాటారు. పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ వెంకటరమణ, ఎస్ వెంకటేశ్వర రావు, ఫీల్డ్ అసిస్టెంట్ జోగారావు, నాగరాజు ఉపాధి హామీ మహిళా సిబ్బంది పాల్గొన్నారు. కేశుపురం జీపీ సన్యాసి పుట్టుగ శ్మశాన వాటిక ప్రదేశం లో కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమాన్ని దక్కత ఢిల్లీ రావు చేపట్టారు ఈ కార్యక్రమంలో, డి కామేశ్వరరావు నీటి సంఘం అధ్యక్షులు, పంచాయితీ కార్య దర్శి సంతోష్ కుమార్,పి.పురుషోత్తం, గుజ్జు భీమరాజు, ఎస్. గణేష్,గణపతి, బచ్చు జోగారావు, బి.ఏకాంబర్, సోమయ్య, జయరాం, మేట్ రోజా తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## 11న విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మందస, జులై 9(వార్త):** మందస మండలంలో ఈనెల 11న విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.యగ్నేశ్వరరావు, ఏఈ ఎల్.యోగి చెప్పారు. అంబుగాం, మఖరజోల్, హెన్నాలి ఫీడర్‌కు అనుకుని ఉన్న చెట్లు, చెట్టు కొమ్మలు తొలగించబడుతుందన్నారు. పిడిమందస, వీజీ పురం, కుంటి కోట, వాసుదేవపురం, కమలాపురం, విశాఖ డెయిరీ , మహిమ క్వాయిర్ ఇండస్ట్రీ, సొండిపూడి, మూలిపాడు, కొత్తపల్లి , చీపి, సిద్దూరు తదితర గ్రామాల్లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

**సరుబుజ్జిలి, జులై 9(వార్త):** రొట్టవలస ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించుటకు విద్యుత్ లైన్ల నిర్వహణకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యోగేశ్వరరావు తెలిపారు. కొండవలస, పెద్దపాలెం, పాలవలస, వెంకటాపురం, రావివలస, పురుషోత్తపురం, అలమజీపేట, తదితర గ్రామాలకు సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



## ఎంజీఆర్ పార్క్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఎల్ఎన్ పేట, జులై 9(వార్త):** యంబరాం గ్రామంలో కోనేరు చెరువు వద్ద సర్పంచ్ వెలమల గోవిందరావు,గ్రామ యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంజీఆర్ పార్క్ ను పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రారంభించారు. అనంతరం పార్కులో కొన్ని చెట్లును నాటారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో లబ్ధిదారులూ ఆందోళన అవసరం లేదు

**-మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు**



**పలాస, జులై 9(వార్త):** టిడ్కో లబ్ధిదారులు ఆందోళన అవసరం లేదని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. బుధవారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన అర్బన్ హౌసింగ్ గ్రీవెన్స్ లో ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి టిడ్కో ఇండ్ల కేటాయింపులకు సంబంధించి పలు దరఖాస్తులు వచ్చి నట్లు కమిషనర్ తెలియజేశారు. ముఖ్యంగా అర్బన్ లే అవుట్ లలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి బిల్లులు సమస్యల పై దరఖాస్తు చేశారు. 9 దరఖాస్తులు రాగా, అందులో కొన్నిసమస్యలను సంబంధిత శాఖాధి కారి కారులతో స్వయంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడి పరిష్కరించారు . టిడ్కో ఇండ్లకు సంబందించి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు ఇంకా రావలసి ఉందని, టిడ్కో ఇండ్ల కొరకై సొమ్మును డిపాజిట్ చేసిన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలియ జేశారు. అర్బన్ హౌసింగ్ కి సంబంధించి లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ కార్యాలయం లో సంప్రదించాలని సూచించారు.

## నేత్రదానం... జీవనదానం!



**శ్రీకాకుళం, జులై 9(వార్త):** నేత్రదానం మహెూత్తరమని రెడ్‌క్రాస్ చైర్మన్ పి. జగన్‌మోహన్‌రావు అన్నారు. తోటపాలెంకి గ్రామానికి చెందిన బి.వి.ఎ.ఎన్. ఆదిత్యన్ (84) మృతి చెందగా, కుటుంబ సభ్యులు బి.వి.ఎస్. సాయిరామ్, వి.ఎస్.ఎస్.ఎల్. ప్రసన్న, ఎస్.తవిటయ్య ఆయన నేత్రాలను దానం చేయాలని నిర్ణయించారు. సమాచారం అందుకున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు నేత్రాలను సేకరించి, విశాఖ ఎల్.వి.ప్రసాద్ నేత్రబ్యాంకుకు పంపించారు. దాత కుటుంబాన్ని రెడ్‌క్రాస్ అభినందించింది. నేత్రదానం చేయాలనుకునేవారు 78426 99321 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## ట్రిపుల్ ఐటీలో బాలికల హవా

**ఎచ్చెర్ల, జులై 9(వార్త):** రాజీవ్ గాంధి వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం శ్రీకాకుళంలో బుధవారం ఇంజినీరింగ్ బ్రాంచ్ కేటాయింపు కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 1,020 సీట్లు ఉండగా, మొదటి ఐదు ర్యాంకులు బాలికల ఖాతాలోకి వెళ్లాయి. మొదటి ర్యాంకర్ చల్లా ప్రీతి ఈఈఈ బ్రాంచ్ ఎంపిక చేసుకోగా, రెండో ర్యాంకర్ బి.నిఖిల ఎలక్ట్రానిక్స్ తీసుకుంది. మూడో ర్యాంకర్ పి.సింధు, నాలుగో ర్యాంకర్ ఎ.నందిని ఇద్దరూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ ఎంపిక చేసుకున్నారు. ఐదో ర్యాంకర్ కే.లక్ష్మి మాధుర్య కంప్యూటర్ సైన్స్ తీసుకుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆచార్య కేవీజీడి బాలాజీ, ఏఓ డా.రామకృష్ణ ముని, డీన్ డా.శివరామకృష్ణ, ఫైనాన్స్ అధికారి సీఎచ్.వాసు, డీన్ వెల్ఫేర్ డా.గేదెల రవి, మోహనకృష్ణ చౌదరి విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో కో-కన్వీనర్లు కె.రమణ, కోడా దిలీప్ కుమార్, వి.సాగర్, శాఖాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# మధ్యవర్తిత్వమే వివాదాల పరిష్కారానికి మార్గం

**- జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా**

**శ్రీకాకుళం, జులై 9(వార్త):** న్యాయ వ్యవహారాల్లో మధ్యవర్తిత్వం ద్వారా త్వరితంగా పరిష్కారం సాధ్యమవుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా పేర్కొన్నారు. స్థానిక జిల్లా కోర్టు సమావేశ భవనంలో బుధవారం నిర్వహించిన మధ్యవర్తిత్వ న్యాయవాదుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ... న్యాయవాదులు మధ్యవర్తిత్వ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించేందుకు ఇది మేలైన మార్గమని చెప్పారు. మధ్యవర్తిత్వం ద్వారా ఇరు పక్షాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. శిక్షణలో సీనియర్ న్యాయవాది వి.పీ. తనకచన్, న్యాయవాది పి.జి. సురేష్‌లు మధ్యవర్తిత్వ విధానం, దాని ప్రయోజనాలు, 



జాగ్రత్తలు వంటి అంశాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. హరిబాబు, మధ్యవర్తిత్వ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

**పలాస, జులై 9(వార్త):** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, కనీసవేతనం 26 వేలు చెల్లించాలని పలు కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు సార్వత్రిక సమ్మె లో భాగంగా సీఐటీయూ, ఏ ఐ సి సి టి యు, ఏ ఐ కె యం యస్,ఏ ఐ టి యు సి సంఘాలు ఆధ్వర్యంలో బుధవారం పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి కాశీబుగ్గ మూడు రోడ్ల జంక్షన్ వరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి యన్ గణపతి, ఏ ఐ కె యం యస్ నాయకులు వంకల మాధవరావు,ఏ ఐ కె యం నాయకులు టి సన్యాసిరావు, ఏ ఐ టి యు సి నాయకులు జి వాసు, బి సునీత, పి పద్మ, జయలక్ష్మి, బొకర సునీత, యం లావణ్య, వై హేమలత, పి లక్ష్మి, సభిత పాత్రో,రేవతి, బి శశిరేఖ, పి భానమ్మ, వై మనమ్మ, సి హెచ్ మురగన్, యం రవి, శంకర్, వెంకట్,పి నాగేశ్వరావు, కె దుష్యంత్, పి డి యస్ యు నాయకులు యం వినోద్ కుమార్, 



ప్రజా సంఘాల నాయకులు టి అజయ్ కుమార్, ఎల్ ఐ సి యూనియన్ నాయకులు నల్ల సుబ్బారావు, జి గోవింద్, బి ఈశ్వరమ్మ, పికామేశ్వరరావు, పి కుసుమ, అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన పథకం, మున్సిపల్, హమాలి, జీడి, మోటార్ కార్మికులు రైతులు పాల్గొన్నారు.



**ఇచ్ఛాపురం, జులై 9(వార్త):** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా తహసీల్దార్ ఆఫీస్ నుంచి దాసన్నపేట జంక్షన్ మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సంగారు లక్ష్మీనారాయణ, సిఐటియు మండల కో కన్వీనర్ రంగాల శ్రీనివాసరెడ్డి అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు నాయకురాలు బి హైమావతి బాలామణి విజయలక్ష్మి ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మీ రెడ్డి సత్య ఇందిరా పద్మ తదితరులు పాల్గొన్నారు.

**సరుబుజ్జిలి, జులై 9(వార్త):** కేంద్ర ప్రభుత్వం విధానాలపై సరుబుజ్జిలిలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక కోడ్ రద్దు చేయాలని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, కనీస వేతనం అమలు చేయాలని, అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పెద్ద ఎత్తున మండల తహసీల్దార్ కార్యాలయం నుంచి జంక్షన్ వరకు వచ్చి మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అదపాక రాజేశ్వరరావు, మండల అధ్యక్షులు సింగూరు గోపాలరావు, నాయకులు అదపక రామస్వామి, అంగన్వాడి యూనియన్ నాయకులు కోన జ్యోతి, కళావతి, లక్ష్మి, రత్నాలు, సరస్వతి, ఆశ నుంచి గుర్రాల పార్వతి, రేవతి, లలిత, లక్ష్మి, అంకమ్మ, మధ్యాహ్న భోజన కార్మికులు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్ సుశీల పాల్గొన్నారు.



**మందస, జులై 9(వార్త):** కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని వక్తలు డిమాండ్ చేశారు. అఖిల భారత సమ్మెలో భాగంగా దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా నిరసనలకు పిలుపు నిచ్చాయి. పిలుపులో భాగంగా మందస హమాలీ కార్మికులు, సిద్ధూరు, ఆర్ కె పురం మిల్లుల జంక్షన్ లో రైస్ మిల్ కార్మికులు, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, మిడ్ డే మీల్స్ వర్కర్లు, నిరసన ర్యాలీ చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహన్ రావు, సీఐటీయూ మండల కన్వీనర్, కో కన్వీనర్ కె.కేశవరావు, పి.దేవేంద్ర, సిపిఐ ఎంఎల్ జిల్లా కమిటీ సభ్యుడు ఎం.రామారావు, జిల్లా మహిళా సంఘం నాయకురాలు ఈశ్వరమ్మ, అంగన్వాడి అంగన్వాడి నాయకురాలు హైమావతి, ఆర్.దిలీప్ కుమార్, ఎం.ధర్మారావు, టి. లక్ష్మీనారాయణ, గణేష్, కృష్ణ, రామయ్య, బాలకృష్ణ, మల్లేసు, దుర్యోధన, కుర్మారావు, ఏకాశీ, వెంకటేష్, ప్రభావతి, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ **వార్త**
తెలుగు దిన పత్రిక

గురువారం 10 జులై 2025





## కేజీబీవీ అదనపు భవనాలకు శంకుస్థాపన

**బూర్జ, జులై 9(వార్త):** బూర్జ మండలం లోని కొల్లివలస గ్రామంలో కేజీబీవీ జూనియర్ కాలేజీ అదనపు భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే కూన రవికుమార్ బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. వీరి వెంట మార్క్‌ఫెడ్ స్టేట్ డైరెక్టర్ ఆనేపు రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ పి.విశ్వప్రసాద్, నియోజకవర్గ పరిశీలకులు టి.చంద్రశేఖర యాదవ్ పాల్గొన్నారు.



# వైసీపీ మందస మండల యువజన అధ్యక్షుడిగా శనాపతి

**-పార్టీకి చేసిన సేవలకు గుర్తింపు**

**-బాధ్యతగా పని చేస్తానన్న కిశోర్‌కుమార్**

**మందస, జులై 9(వార్త):** రాజకీయాల్లో సంచలనంగా నిలిచిన శనాపతి కిశోర్‌కుమార్ సేవలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తించింది. ఆయనను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షునిగా నియమించింది. పార్టీ కష్టకాలంలో ఉండడంతో రాబోయే రోజుల్లో ఆయన యువతకు దిక్సూచిగా మారనున్నారు. కిశోర్‌కుమార్ మందస మండలంతో పాటు జిల్లాలో మంచి నాయకునిగా గుర్తింపు పొందారు. ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తుంటారు. సుమారు ఏడేళ్ల క్రితం వైకాపాలోకి వచ్చిన ఆయన..సీదిరి అప్పలరాజుకు అత్యంత సన్నిహితునిగా మెలిగారు. రాబోయే ఎన్నికల్లో ఆయన సేవలు పార్టీకి ఎంతో అవసరమని భావించిన అప్పలరాజు ఈ పదవిని అప్పగించారు.

**పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా..**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను గుర్తించి, తనకు పార్టీ యువజన అధ్యక్షునిగా నియమించిందని శనాపతి కిశోర్‌కుమార్ అన్నారు. మందసలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలకు పదవితో గుర్తింపు వచ్చిందన్నారు. పార్టీ అభివృద్ధికి పూర్తిస్థాయిలో పని చేస్తానన్నారు. బాధ్యతాయుతంగా పని చేస్తానని, యువతను పార్టీలోకి చేర్చి, రానున్న ఎన్నికల్లో విజయదుందుభి మోగించేలా ప్రణాళికలు సిద్ధం



చేస్తామన్నారు. తనకీ పదవి రావడానికి కృషి చేసిన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, జిల్లా అధ్యక్షుడు కృష్ణదాస్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.







## 6.9 కేజీల గంజాయితో నిందితుల అరెస్టు

**పలాస, జులై 9(వార్త):** తమిళనాడుకు చెందిన రామమూర్తి, దినేష్ కార్తీక్, ఒడిస్సాకు చెందిన చిత్తరంజన్ దాస్ అరెస్టు చేసి 6.9 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు కాశీబుగ్గ పట్టణ సిఐ పి సూర్యనారాయణ తెలిపారు. తమిళనాడు చెందిన దినేష్ కార్తీక్ చెడు అలవాటులకు బానిసై ఒడిస్సా కు చెందిన రింకు అలియాస్ విజయ్ అనే అసామి నాలుగు కేజీల గంజాయిని 1200 రూపాయలకు కొనుగోలు చేసి ఆ గంజాయిని పలాస రైల్వే స్టేషన్ మీదుగా తమిళనాడుకు తరలించేందుకు ప్రయత్నిస్తుండగా కాశీబుగ్గ సీతారామ ఆలయం వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో కేసులో ఒడిస్సాకు చెందిన చిత్తరంజన్ దాస్ చెడు అలవాట్లకు బానిసై చిన్న చిన్న గంజాయి ప్యాకెట్లను అమ్ముతూ లాభం పొందడంతో పర్లాకిమిడిలో గుర్తు తెలియని వ్యక్తి నుంచి 2.9 కేజీలు గంజాయిని కొనుగోలు చేసి కటక్ తరలిస్తుండగా పోలీసు తనిఖీ చేసి పలాస రైల్వే స్టేషన్ లో అదుపులోకి తీసుకున్నారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సారా కేసులో ముద్దాయికి ఏడాది జైలుశిక్ష

**పలాస, జులై 9(వార్త):** పలాస మండలం, రెంటికోట గ్రామానికి చెందిన కబోది తులసికు నాటు సారాయి కేసంలో ఏడాది -శిక్షతో పాటు 2 లక్షల జరిమానా విధిస్తూ పలాస జూనియర్ సివిల్ జడ్జి యు. మాధురి తీర్పు బుధవారం ఇచ్చారని ఎక్సైజ్ సీఐ కె మల్లిఖార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2022 సంవత్సరం ఏప్రిల్ అక్రమంగా 5 లీటర్ల నాటు సారా కలిగి ఉన్నందున అప్పటి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కే కృష్ణారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసును పబ్లిక్ ప్రాసిక్యూటర్ మీ రమేష్ వాదించారు. ఈ కేసు లో నేరం రుజువు కావడంతో తుది తీర్పు ఇచ్చారని ఈ శిక్ష విధించారని ఆ ప్రకటనలో తెలిపారు.

## ఇచ్ఛాపురం పీఏసీఎస్ అధ్యక్షుడిగా బాబ్జీ



**ఇచ్ఛాపురం, జులై 9(వార్త):** ఇచ్ఛాపురం పీఏసీఎస్ అధ్యక్షుడిగా పెదిని బాబ్జీని నియమించారు. సభ్యులుగా గిన్ని బాలరాజు , బాసి భారతిలను త్రీ మెన్ కమిటీలో నియమించారు. ఈ మేరకు వారు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాలం అశోక్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు లోపింటి పద్మనాభం,మెరుగు సూర్యనారాయణ రెడ్డి, దక్కత శ్రీను, వలపల నరహరి,చంద్రశేఖర్ ప్రకాశ్ నాయక్, గణపతి కృష్ణ దుదిష్టి తదితరులు పాల్గొన్నారు.

## అడంగల్ లేని రైతులకు అన్నదాత సుఖీభవ అందజేయాలి

**ఇచ్ఛాపురం, జులై 9(వార్త):** బూర్జపాడు పంచాయతీ పరిధిలో గల డొంకూరు, బూర్జపాడు, చిన్న బూర్జపాడు, చిన్న లక్ష్మిపురం, పెద్ద లక్ష్మి పురం మరియు శివ కృష్ణాపురం గ్రామాల రైతు సమస్యలు పై, రీ సర్వే పై, భూమి పట్టాదారు పాసు పుస్తకం ఉండి 1%దీ%, అడంగల్ లేని రైతు లకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింప జేయాలని జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వరరావు మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ లకు బూర్జపాడు రైతులు దున్న లోకనాథం ఆధ్వర్యంలో దరఖాస్తులు అందజేశారు.



**పలాస, జులై 9(వార్త):** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కలమట వెంకటరమణ అన్నారు. పలాస మండలం లోత్తూరు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పీరికట్ల విటల్, మల్ల శ్రీనివాసరావు, సప్ప నవీన్, దువ్వాడ సంతోష్ రామ్ నాయుడు, బి కృష్ణంరాజు దువ్వాడ శ్రీహర్ష, లక్ష్మణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి సాధ్యం



**నరసన్నపేట, జులై 9(వార్త):** సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నరసన్నపేట పట్టణం, 9వ వార్డ్ పరిధిలో గల 128వ బూత్ లో ఇంటి -ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి -సంక్షేమ కార్యక్రమాలను శాసనసభ్యులు బగ్గ రమణమూర్తి ప్రజలకు వివరించారు. నియోజకవర్గ పరిశీలకులు కోయిలడ వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ కళింగ కార్పొరేషన్ చైర్మన్ రొనంకి కృష్ణంనాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత సభ్యులు పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం, జులై 9(వార్త):** మున్సిపాలిటీ పరిధి 7 మరియు 8 వార్డు లలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం జరిగింది రంగాల శ్రీనివాస్ రెడ్డి, ఉణా సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పత్రి తవిటయ్య, నందిగం కోటి, ఆసి లీలా రాణి, కాయ శ్రీను దొరబాబు,మోహన్ వెంకట్ దట్టి శ్రీను లింగరాజు,కాళ్ల దిలీప్ యాదవ్ జిలని రామారావుశాసన శేఖర్ బాలయ్య ఆసి ధర్మరాజు రెడ్డితదితరులు పాల్గొన్నారు. బొడ్డ బడా, కొలిగంలలో జరిగిన కార్యక్రమంలో లోపింటి పద్మనాభం, దక్కత ఢిల్లీ రావు, కామేష్ బాబ్జి, దుర్యోధన ధర్మారావు, మాధవ రావు, గణపతి,చంద్రశేఖర్, బాబూరావు,, చిన్న, గిన్నీ, బాలరాజు, వెంకట మురళి, సారధి రెడ్డి, వడ్డిన ధర్మరాజు పాల్గొన్నారు.



**మందస, జులై 9(వార్త):** ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో భాగంగా హరిపురం గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం, ఏడాదిగా చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలను పంచారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు క్లస్టర్ కన్వీనర్ దాసరి తాతారావు, యూనిట్ కన్వీనర్లు భైరిశెట్టి గున్నయ్య, బమ్మిడి కర్రయ్య, తమ్మినేని ధనుంజయ, సీనియర్ నాయకులు రట్టి లింగరాజు, కనగల తేజ, సింగుపురం వెంకట్రావు, కొర్ర వైకుంఠరావు, ఆనందరావు, కనగల సోమేశ్, టేకి సోమేశ్, ప్రధాన కార్యదర్శి సాలిన మాధవరావు, ముడుముంచి నవీన్ కుమార్, అడ్డి ఈశ్వరరావు, బదకల వెంకట్రావు, సింగుపురం పాపారావు, సప్ప శ్రీనివాస్, సిర్ల కృష్ణారావు, బేసి ఈశ్వరరావు, మధు, సుందర్, తెల్లి హరికృష్ణ, మురళి, సీపాన మోహనరావు, బొంగి దామోదర్, గోకర్ల లోకనాథం, దున్న తిరుపతి క్లస్టర్, యూనిట్, బూత్, కేఎస్ఎస్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546